నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

బాలానగర్, నవంబర్ 2 : ఈనెల 3న విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదికను ఏర్పాటు చేసినట్లు బోయిన్‌పల్లి డీఈ గోపాల్‌రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ బిల్లులు, వోల్టేజ్ సమస్యలు, మీటర్ సమస్యలు, ఇతర సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందజేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. బాలానగర్ సెక్షన్, ఫిరోజ్‌గూడ సెక్షన్, ఐడీపీఎల్, రంగారెడ్డినగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, న్యూబోయిన్‌పల్లి సెక్షన్‌లకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

అల్లాపూర్, నవంబర్ 2: రామారావునగర్ ముస్లిం శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని ముస్లిం మత పెద్దలు కోరారు. శనివారం శ్రీవివేకానందనగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ సమీహా బేగంను కలిసి ముస్లిం శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. శ్మశానవాటికలో బాత్‌రూమ్‌ల నిర్మాణం, పెయింట్, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, పిచ్చి మొక్కలు తొలగించి, రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. . ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి శ్మశానవాటిక అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సత్యం, పిల్లి తిరుపతి, మహ్మముద్, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో జరిగిన సదర్ ఉత్సవాల్లో కార్పొరేటర్ నర్సింహయాదవ్, తదితరులు

బాలానగర్‌లో సదర్ ఉత్సవాల్లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, తదితరులు

సందడిగా సదర్ సమ్మేళనాలు

బాలానగర్, నవంబర్ 2: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో సదర్ ఉత్సవాలు కోలాహాలంగా జరిగాయి. శుక్రవారం రాత్రి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దున్నపోతుల విన్యాసాలు ఆహుతులను ఆలరించాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ ..సదర్ ఉత్సవాలు యాదవ కులానికి ప్రత్యేక వేడుకలాంటిది అన్నారు. యేడాది ఒకసారి దీపావళి తర్వాతి రోజున సదర్ ఉత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందన్నారు. సదర్ ఉత్సవాలకు హైదరాబాద్ నగరం పెట్టింది పేరు అన్నారు. సదర్ ఉత్స వం సందర్భంగా దున్నపోతులను సుందరంగా అలంకరించి వేడుకలకు ముస్తాబు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, ఆనంద్ యాదవ్, కృష్ణాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో...

బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులు సదర్ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. సదర్ సందర్భంగా దున్నలను అలంకరించి వేడుకల్లో దింపడం సంతోషాన్నిస్తుందన్నారు. సదర్ ఉత్సవాల ద్వారా యాదవులకు ప్రత్యేకత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్, చందానగర్ డివిజన్‌లలో..

కొండాపూర్ : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్, చందానగర్ డివిజన్‌ల పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన సదర్ సమ్మేళనాలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. యాదవ సోదరులు ఎంతో పవిత్రంగా నిర్వహించే సదర్ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మాదాపూర్ విలేజ్, విఠల్‌రావునగర్, చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ కాలనీల్లో సదర్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నాయకులతోపాటు బలగం సినిమా హీరో ప్రియదర్శి, తదితరులు హాజరయ్యారు.

మోతీనగర్ చౌరస్తాలో..

మూసాపేట : అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మోతీనగర్ చౌరస్తాలో యాదవ సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... సదర్ సమ్మేళనం యాదవ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. దున్నపోతుల విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. యాదవ సోదరులు కర్రలతో విన్యాసాలు చేస్తూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, ఉప్పు రాము, ఖాజా, యాదవ సోదరులు రమేశ్ యాదవ్, అయిలయ్య యాదవ్, ఎల్లేశ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కుమార్ యాదవ్, నర్సింహ యాదవ్, గణేశ్ యాదవ్, నర్సింగ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ : మాదాపూర్‌లోని మెగా హిల్స్, ఇజ్జత్ నగర్, అరుణోదయ కాలనీలో ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనంలో ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్

మోతీనగర్ చౌరస్తాలో జరిగిన సదర్ సమ్మేళనంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, తదితరులు

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. శనివారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆయనను కలిసి స్థానిక సమస్యలపై ఫిర్యాదులు చేశారు. వెంటనే ఎమ్మెల్యే.. వారి సమస్యలను అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. – కుత్బుల్లాపూర్, నవంబర్ 2

టీటీడీ పాలక మండలి సభ్యుడికి సన్మానం

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులైన జనసేన నాయకుడు బొంగునూరి మహేందర్‌రెడ్డిని శనివారం కుత్బుల్లాపూర్ బీజేపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, నియోజకవర్గ కో–కన్వీనర్ పొత్తూరి శివాజీరాజు, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సరితారావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. సతీశ్‌సాగర్, నాయకులు మధు, ప్రకాశ్‌రావు, అశోక్, గోపాల్‌రెడ్డి, మహిళా నాయకురాలు సూర్యకళ, దుర్గా, మాధురి, తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, నవంబర్ 2

మాదాపూర్ శిల్పారామంలో సెట్విన్ స్టాల్ ప్రారంభం

కొండాపూర్, నవంబర్ 2 : మాదాపూర్‌లోని శిల్పారామంలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను శనివారం సెట్విన్ సంస్థ చైర్మన్ గిరిధర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ కోర్సుల్లో శిక్షణ పొందినవారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఈ స్టాల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో ఉప్పల్‌లోని శిల్పారామంలో సైతం స్టాల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఆహ్లాదాన్నందించేలా పార్కు సుందరీకరణ

మియాపూర్ , నవంబర్ 2 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ పార్కును కూకట్‌పల్లి డీసీ కృష్ణయ్య, అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్కును కాలనీ వాసులకు ఆహ్లాదాన్ని అందించేలా సుందరీకరించాలని సూచించారు. వాకింగ్ ట్రాక్, ఆట వస్తువులు, గోడలపై సుందరమైన చిత్రాలు, సౌకర్యవంతమైన బేంచీలను ఏర్పాటు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. డివిజన్ పరిధిలోని పార్కులను పూర్తి స్థాయిలో సుం దరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ అధికారులకు సూ చించారు. కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కేపీహెచ్‌బీకాలనీలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్, జూపల్లి సత్యనారాయణ, మూసాపేట మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదవితరణ (బిక్ష)లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. – బాలానగర్, నవంబర్ 2

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

మియాపూర్ , నవంబర్ 2 : పేదల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ సర్కారు కృషి చేస్తున్నదని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్‌కు చెందిన స్వరూపకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం రూ. 2.50 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన శనివారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పథకం పేదలకు కొండంత భరోసాను కల్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్ రావు, కాశీనాథ్, ఇబ్రహీం, క్రాంతి, పురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మెడికోకు అభినందన

ఆల్విన్ కాలనీ డివిజన్, పీజేఆర్‌నగర్‌కు చెంది షాకావత్ అలీ మున్నాకు మార్తె ఖిన సుమయరా వరంగల్‌లోని ప్రతిమ ఆస్పత్రిలో ఎంబీబీఎస్ కోర్సులో ఉచిత ప్రవేశం పొందిన సందర్భంగా శనివారం పీఏసీ చైర్మన్ గాంధీ తన నివాసంలో అభినందించారు. కోర్సును నాణ్యతతో పూర్తి చేసి వైద్యురాలిగా పేదలకు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

మతిస్థిమితంతో వ్యక్తి అదృశ్యం

షేక్ మదీనాభాషా(ఫైల్)

కుత్బుల్లాపూర్, నవంబర్ 2: మతిస్థిమితంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటకువెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్ర కారం...సుచిత్ర సమీపంలోని రాఘవేంద్రకాలనీకి చెందిన టైలరింగ్ పని చేసే షేక్ మదీనా బాషా(43) గత కొం తకాలం నుంచి మతిస్థిమితంతో బా ధపడున్నాడు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను తిరిగి రాలేదు. పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్‌కుమార్

బాలానగర్, నవంబర్ 2: వాహనం నడిపించే ప్రతి ఒక్కరూ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శోభన బస్‌స్టాప్ వద్ద ఎస్సైలు అనిల్, మహేశ్‌లతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిస్తున్నవారు, ట్రిబుల్ రైడింగ్ చేస్తున్నవారు, వాహనాలపై పెండింగ్ చాలాన్లు ఉన్న వాహనదారుల నుంచి చాలాన్లు చెల్లింపచేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ .. మైనర్లు ఎట్టి పరిస్థితిలోనూ వాహనాలు నడపవద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానితో పాటు మైనర్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపించరాదని పేర్కొన్నారు. ఇకపై మైనర్లు వాహనం నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనం నడిపినా సదరు వాహనం సీజ్ చేయడంతో పాటు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాహనాల తనిఖీ చేస్తున్న సీఐ సురేశ్‌కుమార్, ఎస్సైలు

కార్మికుల షెడ్డు నిర్మాణానికి సహకరించండి

బాలానగర్, నవంబర్ 2: భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో షెడ్డు నిర్మాణానికి సహకరించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేశ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన.. మూసాపేటలోని డీసీ కార్యాలయంలో కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 సంవత్సరాల నుంచి భవన నిర్మాణ కార్మికులు అడ్డాగా చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్మికులందరూ ప్రతి అమావాస్య రోజున సమావేశమై సమస్యలపై చర్చలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 300 మంది భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనాలను గుర్తించి షెడ్డు నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేసినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసు రత్నం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు నాగప్ప, కార్యదర్శి బాలాజీ, కూకట్‌పల్లి ఏఐటీయూసీ కార్యదర్శి కృష్ణ, మోహన్‌రావు ,తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ యూనియన్ అధ్యక్షుడిగా చింతల నాగరాజు

చింతల నాగరాజును సన్మానిస్తున్న కార్మికులు

జీడిమెట్ల, నవంబర్ 2 : వినియోగదారులకు సరైన సమయంలో గ్యాస్ సిలిండర్ అందించి వారి మన్ననలను పొందాలని కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. శనివారం చింతల్‌లోని తన నివాసంలో ప్రవీణ్ గ్యాస్ ఏజెన్సీ కార్మికులు ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా చింతల నాగరాజును కార్మికులు ఐదవ సారి ఎన్నుకున్నారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చింతల నాగరాజుకు కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులు వినియోగదారులకు సరైన సమయంలో గ్యాస్ డెలివరి చేసి కస్టమర్ల నుంచి గ్యాస్ కంపెనీకి , మేనేజ్‌మెంట్ కి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామి రెడ్డి, రమేశ్, రాము, కొండల్ రవి, రాజు, బుచ్చి రెడ్డి, గిరినాయుడు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ శ్మశాన వాటికలో రూ. కోటి నిధులతో చేపడుతున్న సుందరీకరణ పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రహరీ నిర్మాణం పూర్తయిందని, తదుపరి మొక్కలు, గడులు , తాగునీరు , స్నానాల గడులు సహా ఇతర మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాజీవ్, రవికుమార్ పాల్గొన్నారు. – మియాపూర్ , నవంబర్ 2

ఆలయంలో పూజలు

గ్రామదేవతల చల్లని చూపుతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సీనియర్ కాంగ్రెస్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్‌ఆర్) అన్నారు. నిజాంపేట్ అభయాంజనేయస్వామి ఆలయంతో పాటు కనకదుర్గమ్మ ఆలయంలో దేవతామూర్తులను శనివారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయపూజారులచే ఆశీర్వచనం తీసుకున్నారు. – దుండిగల్, నవంబర్ 2

విద్యార్థిని శ్రీవల్లికి అభినందన..

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీవల్లి అనే విద్యార్థిని ఈనెల 3 నుంచి 5 వరకు మహబూబ్‌నగర్ జిల్లాపరిధిలోని రచ్చాల, అడ్డాకుల మండలాల్లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపికైందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధిక తెలిపారు. ఇటీవల కీసరలో జరిగిన రంగారెడ్డి జిల్లా కబడ్డీ పోటీల్లో శ్రీవల్లి అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికవడం పట్ల పాఠశాల హెచ్ఎం ముత్యంగౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు. – దుండిగల్, నవంబర్ 2

లబ్ధిదారు భర్తకు ఎల్ఓసీ పత్రం అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలి

దుండిగల్, నవంబర్ 2: ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రూ వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహా య నిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసీని శనివారం ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జులు వజ్రేశ్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంకీర్తనలు

అన్నమాచార్య బావనా వాహిని విద్యార్థులు శ్రీ వేంకటేశ్వర స్వామి సంకీర్తనలను ఆలపిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో శనివారం పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో అన్నమాచార్య బావనా వాహిని విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన సంకీర్తనల గానాలాపన కార్యక్రమంలో మంజుల ఘూరి తమ శిష్య బృందం 30 మందితో సంయుక్తంగా కలిసి పలు సంకీర్తనలను ఆలపించారు. – మాదాపూర్, నవంబర్ 2

NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD
O.S.No. 92 OF 2020

Between:
Smt. C.Veena ...Plaintiff
AND
Smt. Boini Subbamma & Others ...Defendants

To
B.Goverdhan, S/o. B.Antanna, Aged 33 years, Occ: Agriculture, R/o. H.No. 37-25/1, Devamma Basthi, Jagatgirigutta, Balanagar, Medchal District, T.G.

Whereas the above-named plaintiff have filed the above Suit against you and other defendants for Declaration of Title perpetual Injunction in respect of suit schedule property. You are hereby ordered to appear in the above-named Court in person or through Advocate on 20-11-2024 at 10.30 A.M., failing which the matter will be decided on merits.

//By order of the Court//
Sd/- SRI ASHOK PATIL, JAGADISH, Advocates
H.No. 2-1-171,
N.G.O'S Colony,
Zaheerabad, Dist. Sangareddy.
Place: Zaheerabad,
Date: -10-2024.